తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
24 జులై 2025
పేజీలు : 8
Follow :

# మహాలక్ష్మి పథకం విజయవంతం

- రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు ఉచిత ప్రయాణాలు
- తిప్పాపూర్ ఆర్టీసీ సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ డిపో నుండి 1.55 కోట్ల మహిళా ప్రయాణికులు ప్రయాణం



**వేములవాడ (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ప్రారంభించిన 'మహాలక్ష్మి పథకం' అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంటోంది. 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని టీజీ ఎస్ ఆర్ టి సి ,వి సి,ఎం డి సజ్జనార్ పర్యవేక్షణలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. అయితే బుధవారం తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ నిర్వహించిన సంబరాల్లో శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ పథకం ఎక్స్‌ప్రెస్ బస్సులు , పల్లెవెలుగు బస్సుల్లో అమలులో ఉంది. ప్రారంభించి ఇప్పటికి 20 నెలలు పూర్తి కావచ్చిన ఈ వ్యవధిలో వేములవాడ డిపో నుండి మాత్రమే సుమారు 1.55 కోట్ల మహిళా ప్రయాణికులు ప్రయోజనం పొందారు. వీరి ప్రయాణాల ద్వారా మహిళలు రూ. 57.66 కోట్లు ఆదా చేసుకున్నారు. రోజుకు సగటున 26,330 మంది మహిళలు వేములవాడ డిపో నుండే ప్రయాణిస్తుండగా, రాష్ట్ర వ్యాప్తంగా సగటున 35 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదవగా, వాటి ద్వారా మహిళలు మొత్తంగా రూ. 6,680 కోట్ల బస్ చార్జీలు ఆదా చేసుకున్నారు. త్వరలోనే తిప్పాపూర్ బస్టాండ్ కు నూతన శోభ గత ప్రభుత్వంలో తిప్పాపూర్ బస్ స్టాండ్ తీసివేస్తం అంటే నిలబడి దానిని ఆపడం జరిగిందన్నారు. తిప్పాపూర్ నుండీ రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.

భూ నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.. రోడ్డు నిర్మాణం పూర్తయితే తిప్పాపూర్ బస్టాండుకు నూతన శోభ సంతరించుకుంటుందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లడి తిప్పాపూర్ బస్టాండ్ కి నూతన శోభ సంతరించుకునేలా బస్టాండును తీర్చి దిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ సీఐ వీరప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల దృశ్య పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిశుభ్రత పాటించాలి ◆ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) : ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ రమేష్ పేర్కొన్నారు. బుధవారం,ఉదయం నుండి వార్డులో లోశానిటేషన్ పనులను పరిశీలించి,ఇళ్లలోనికి వరద నీరు రాకుండా జెసిబి ని ఏర్పాటు చేసి కచ్చ డ్రైన్ ద్వారా వర్షం నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తెలిపారు.అదేవిధంగా ప్రజలు రాబోయే మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి,తమ ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.మెయిన్ రోడ్లలో గాని,వార్డులలో గాని,వరదనీరు చేరకుండా శానిటేషన్ పట్ల పటిష్ట చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్,తోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ రాయుడు, శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ కుమార్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు

# అందేలా కృషి..

**కలెక్టర్ కోయ శ్రీహర్ష..**

సీజనల్ వ్యాధులపై మండలంలో ప్రణాళికాబద్ధంగా సర్వే నిర్వహించాలి..

ఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు..

కమాన్‌పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని మిగతా 11లో



## విద్యార్థులకు మెనూ ప్రకారం

# భోజనం లేకుంటే ఎలా?

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి** 11లో

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..

# లక్ష్యం వైపు పయనించాలి..

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి)** విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో మిగతా 11లో

## ఘణంగా బోనాల పండుగ..




**గంభీరావుపేట జూలై 23 ( జనంసాక్షి):** గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, ఆషాడ మాసం సందర్భంగా తెలంగాణలో ప్రత్యేక పండుగగా జరుపుకునే బోనాల పండుగ, కార్యక్రమంలో పిల్లలందరు బోనాలను తీసుకొని వచ్చి, భక్తితో వండి, పోతరాజు వేషాలతో ఆడి, పాడి అమ్మవారికి సమర్పించారు. పాఠశాల ఎంఈఓ గంగారాం మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి లో భాగంగా బోనాల పండుగ చాలా ముఖ్యమైనదని, విద్యార్థులందరూ తెలంగాణ చరిత్రను తెలుసుకుని భవితరాలకు పంచాలని, భక్తి భావంతో పిల్లలు అమ్మవారికి బోనాలను సమర్పించారని తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం



**రాయికల్ జూలై 23(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్య హాస్పిటల్ డాక్టర్ ఎండి ఉదయ్ అన్నారు. బుధవారం రోజున రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్. ఎండి ఉదయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎండి ఉదయ్ మాట్లాడుతూ...ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరిస్తారని,వారికి అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు, వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్. ఎండి ఉదయ్ డాక్టర్. ఎండి శ్వేత గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రుద్రంగి జూలై 23 ( జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ అనే యువకుడు గత 15 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు భూమేష్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. భూమేష్ ది నిరుపేద కుటుంబం కావడం ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా ఈ విషయం తెలుసుకున్న శ్రీ సర్వజన గణేష్ సేవా సమితి ఇందిరా చౌక్ రుద్రంగి సభ్యులు భూమేష్ కుటుంబానికి రూ. 37 వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ... భూమేష్‌కు ఎలాంటి ఇన్సూరెన్స్‌లు లేకపోవడంతో వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి కాని ప్రైవేట్ సంస్థల నుండి కాని సహాయ సహకారాలు అందే పరిస్థితి లేదు కావున దాతలు పెద్దమనసుతో భూమేష్ కుటుంబానికి గాని పిల్లల చదువుల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావాలని కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి

- కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి
- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్





**గంభీరావుపేట జులై 23 (జనంసాక్షి) :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గెలుపే లక్ష్యం కావాలని, ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలని బుధవారం రోజు గాయత్రి ఫంక్షన్ హాల్‌లో, మండల బిజెపి సమావేశం కోడె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు, బిజేపి మండల అధ్యక్షుడు కోడ రమేష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శక్తి చెప్పడానికి సమయం ఆసన్నమైందన్నారు. నేడు భారతీయ జనతా పార్టీ గ్రామం, మండలాల్లో బలమైన శక్తిగా అవతరించిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాల నుండలాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు, తర్వాత సీనియర్ నాయకులు అశోక్ గడ్డమీదశ్రీకాంత్ మాట్లాడుతూ,గ్రామాల్లో మండలంలో జరిగేఅనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయనే విషయం ప్రజలందరికీ తెలుసునని,త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, నాయకులు, కార్యకర్తలకు బిజెపి పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం పట్ల ప్రబలంతా విశ్వాసంతో ఉన్నారని అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అక్కున చేర్చుకునే పరిస్థితిలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఆరు గ్యారంటీలు, హామీలతో అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిని కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రదానంగా కాంగ్రెస్ గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని. నేడు కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజలు సమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, మండలాల అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదని ఆయన చెప్పారు. నేడు గ్రామాల్లో, మండలాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విధులతోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం గ్రామాలు మండలాలు ప్రజా అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి పసులను సంక్షేమం కోసం కేంద్ర అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడుతో పాటు సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలు కీలకం



**కథలాపూర్,జులై 23(జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని జీకే ఫంక్షన్ హాల్ గురువారం రోజు నిర్వహించిన బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం భారత జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు.కథలాపూర్ మండలాధ్యక్షులు శ్రీ మల్యాల మారుతి అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్జిఎస్. కింద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేసిందన్నారు.ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి రూ.12 లక్షల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు.10 యేండ్ల బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పనులకు చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచులు అప్పులతో ఆత్మహత్య చేసుకున్నాన్నారు.బీజేపీ కి బూత్ స్థాయినుంచి కార్యకర్తలే బలమన్నారు.వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కచ్చితంగా గెలిపించుకుంటామన్నారు.ప్రధాని మోదీ అందించే పథకాలను గూర్చి గ్రామాల్లోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు.జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుందని.ఎప్పుడు పిలిచినా సరే ప్రచారానికి వస్తామన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రతి వార్డ్ సభ్యుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేసారు.మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతూ మండలంలోని 19 సర్పంచ్ లు, 13 ఎంపీటీసీలు జడ్పీటీసీలు గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వ వైపాళ్యలని ఎండగట్టాలన్నారు,రాష్టంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్,మాజీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్రావు,గాందరి శ్రీనివాస్ బద్రి సత్యం,శ్రీనివాస్,ఆనంద్ రెడ్డి,అంజయ్య, గట్ల అంజయ్య,వేముల నారాయణ, జిల్లా సత్యనారాయణ, దయ్యా లక్ష్మినర్సయ్య,ప్రతాప్, బీజేవైఎం అధ్యక్షులు అరె శివ,జెలందర్, అశోక్, సునీల్,లింగం,ప్రవీణ్,శ్రీకర్,ప్రణీత్,తుమ్మనపెల్లి,మహేష్,నవీన్,(బద్రి),రాజారెడ్డి, శ్రీను,మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లీపూర్‌లో రుద్రాభిషేకం..





**రాయికల్ జూలై 23(జనంసాక్షి):** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో స్థానిక శ్రీరాజరాజేశ్వర దేవాలయంలో....మాస శివరాత్రి సందర్భముగా మహాన్యాస రుద్రాభిషేకం పూజా, భజన కార్యక్రమము నిర్వహించారు. ఆషాడ మాసం ...చివరి రోజున మాస శివరాత్రిని పురస్కరించుకొని రుద్రునికి అభిషేకం చేయడం వలన వర్షాలు సమృద్ధి కురిసి దేశం సుభిక్షముగా ఉండాలని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి నెల మాస శివరాత్రి రోజున నిర్వహించుచున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమములో భాగంగా లోక కళ్యాణార్థం 5వ మాసం నెలవారి మహాన్యాస రుద్రాభిషేకం పూజా , భజన కార్యక్రమము అంగరంగ వైభవంగా నిర్వహించారని ఇట్టి కార్యక్రమములో శ్రావణమాసం నిత్య భజన 30 రోజుల కార్యక్రమమునకు సంబంధించిన ప్లెక్సీని ఆవిష్కరించడం జరిగినది అని హనుమాన్ భజన మండలి అధ్యక్ష , కార్యదర్శి చిట్యాల భూమయ్య,నామని లక్ష్మీనర్సయ్య దేవాలయం అనువంశిక అధ్యక్షులు నామని శేఖర్ తెలిపారు.ఇట్టి కార్యక్రమము లో ఆలయ అర్చకులు గురులింగు మఠం వినయ్, విక్రమ్, హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీనర్సయ్య, దేవాలయ అధ్యక్షుడు లు నామని శేఖర్, భజన మండలి ఉపాధ్యక్షులు మిట్టపల్లి దామోదర్ , క్యాషియర్ అనుమల్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి ఉరుమడ్ల వాసు, పొలాస ప్రభాకర్, ఎల్లేశ్వరం అశోక్, వేముల వెంకటయ్య, ఎంబారి మల్లేశం, ఎండపల్లి శేఖర్ , సాగి వినోద్ రావు, సాగి వేణురావు, కొప్పుల గంగారెడ్డి, నామని గణేష్, బొజ్జ శ్రీనివాసరావు, అనుమల్ల రాజేశం, నామని ప్రసాద్, అందుర్తి శ్రీనివాస్, సిదు పూజారి, ఫాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమము దేవాలయ ప్రధాన పూజారి అంగడి మఠం భువనేశ్వర్ అయ్యగారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# కాటేపల్లిలో రేషన్ కార్డుల పంపిణీ...

- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం :మహేందర్ రెడ్డి

**పెద్ద కొడప్గల్ జులై 23 (జనంసాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామంలో బుధవారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డ్ కూడా పేదలకు అందించకపోగా కొందరి రేషన్ కారుడ్లను, రేషన్ కార్డులోని సభ్యుల పేర్లను అన్యాయంగా తొలగించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నూతన రేషన్ కార్డులను, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యులను చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని తెలిపారు. తదనంతరం సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయిస్తామని తెలిపారు.



పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, రేషన్ డీలర్ అశోక్ పటేల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, నాయకులు సంజీవ్, మొగుల గౌడ్, గంగా గౌడ్, చాంద్ పాషా, హన్మండ్లు, ఇస్మాయిల్, రవీందర్, బాల్ రాజ్, శంకర్, అశోక్, రాంచందర్, పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పాఠశాలల, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి) :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయింది. జిల్లా కేంద్రంలో పాఠశాలలు కళాశాలలు మూతపడ్డాయి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సురేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర నాయకులు జబ్బర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివ ప్రసాద్, పిడిఎస్యు పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ లు, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదని.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత కొన్ని సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులకు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని. కళాశాల యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారు.గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని,కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కార్పోరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలను నడవడం లేదని ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందాను చేస్తున్నారన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణికంఠ, రాహుల్, ఫయాజ్, నవీన్, పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన దమ్మన్నపేట హైస్కూల్ విద్యార్థులు

- విద్యార్థులను అభినందించి ఆర్థిక సాయం చేసిన పర్శ హన్మాండ్లు

**గంభీరావుపేట జూలై 23 ( జనంసాక్షి):** స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికైన గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, అభినందించి 5000 ఆర్థిక సహాయం అందించారు ,బుధవారం రోజున పాఠశాల ఆవరణలో విద్యార్థులను శాలులతో సన్మానించి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ మారుమూల ప్రభుత్వ పాఠశా లలో చదువుకుంటూ కొత్త కొత్త ఆవిష్కరణ లో భాగంగా అడ్వాన్స్ వాషింగ్ మిషన్ ఆవిష్కరణ చేసిన మాలోత్ సుప్రియ ఈరవేణి మధుప్రియ ,శ్రీ చైత్రలకు శుభాకాంక్షలు తెలిపారు,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పర్శ హన్మాండ్లు అన్నారు, దేశ రాజధాని ఢిల్లీలో సైన్స్ ఎగ్జిబిషన్లో ఈ కొత్త ఆవిష్కరణను ఈ విద్యార్థులు ప్రదర్శించడం దమ్మన్నపేట పాఠశాలకే గాక గంభీరావుపేట మండలానికి సిరిసిల్ల జిల్లాకే గర్వకారణం అని పర్శ హన్మాండ్లు పేర్కొన్నారు , ప్రతిభకు పేదరికం అడ్డురాదన్నారు ,విద్యార్థులు తనకిష్టమైన రంగాన్ని ఎంచుకోవాలన్నారు ,ప్రభుత్వ పాఠశాలలో 95 శాతం మంది బడుగు బలహీన వర్గా పిల్లలే చదువుకుంటున్నారని వారికి అందరికీ ప్రభుత్వము అన్ని విధాల వసతులు కల్పిస్తుందని పర్శ హన్మాండ్లు తెలిపారు, బీద విద్యార్థుల కొరకు చదువుకు ఆటంకం కలగకూడదని రెసిడెన్షియల్ స్కూల్స్ ,రెసిడెన్షియల్ పాఠశాలలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్థాపించిందని వాటిని



సద్వినియోగ చేసుకోవాలని నిరుపేద విద్యార్థి విద్యార్థులకు పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు ,విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళితే భవిష్యత్తులో అది సాధించి తీరుతారని ఆ ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ ,సైన్స్ టీచర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎండి అమిద్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి ,నాయకులు భూమరాజాం ,అజ్మీర భాస్కర్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను

## పరామర్శించిన మానాల మోహన్ రెడ్డి



**కమ్మర్పల్లి23జులై(జనంసాక్షి) :** మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గతకొన్ని రోజుల క్రితం మరణనించిన వారి కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఉప్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం రమేష్ రెడ్డి తండ్రి అనారోగ్య సమస్యతో మృతి చెందగా విషయం తెలుసుకొని బుధవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే గ్రామంలోని డాకురి బ్రహ్మయ్య సతీమణి మరియు దాసరి రాకేష్ తండ్రి మరణించారు వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,డిసిసి డెలిగేట్ తక్కురి దేవేందర్,కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్,మండల యూత్ అధ్యక్షులు రెడ్డబోయిన నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్, షాదుల్లా ఉన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



**మల్లాపూర్ జూలై23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆషాడ మాసం చివరిదినం సందర్భంగా బుధవారం ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బోనాల పండుగ సందర్భంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆడి పాడి నృత్యాలతో ఎంజాయ్ చేయడం జరిగింది అదే విధంగా ఇంటి దగ్గర నుండి బోనానికి సంబంధించిన అన్ని వస్తువులు తీసుకొని వచ్చి.. కాలేజీలో బోనం వండి కాలేజీ పరిసాలలో గల పోచమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిత ,రాజని, రాజేష్, శ్రీనివాస్, రాజేందర్, సంతోష్. బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన యూఎస్పీసి



**మల్లాపూర్ జూలై23 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల మేజిస్ట్రేట్, తహసీల్దార్ రమేష్ గౌడ్‌కు మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పక్షాన పాఠశాలల విద్యా, ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యల పరిష్కరం కోరకు ఉద్యమంలో మొదటి దశలో భాగంగా తహసీల్దార్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో టీపీటీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యప్రకాష్, టిఎస్ యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, టిఫిటీ ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లావుద్య రాజయ్య, యూటీఫ్ మండల అధ్యక్షులు బబ్బురి రాజేందర్, జంగా గంగాధర్, డిటిఎఫ్ మండల బాధ్యులు ముజబీర్, మొలుగూరి నరేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంఘం బాధ్యులు జరుపుల సుధాకర్, పాల్గొన్నారు.

## మృతుడు భూమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**రుద్రంగి జూలై 23 (జనం సాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలోని దాసరి బుమేష్ గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. అట్టి విషయం తెలుసుకొన్న గ్రామానికి చెందిన బొల్లి కుమార్ గ్రూపుకు చెందిన అద్నాన్ కంపెనీ సభ్యులు 35000 వేల రూపాయలను స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి చేతుల మీదుగా అంధిం చినారు. ఈ కార్యక్రమములో స్థానిక నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బొల్లి మహేందర్, అట్టపల్లి మల్లేశం,శీలం మల్లేశం పాల్గొన్నారు.

ఒకరోజు ముందే కేటీఆర్

## జన్మదిన సందర్భంగా అయ్యప్ప గుడిలో పూజలు



**సదాశివనగర్ జూలై 23 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో బుధవారం ఒకరోజు ముందుగానే కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి ,కామారెడ్డి మార్కెట్ మాజీడైరెక్టర్ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా యువతకు ఉపాధి కల్పించడంలో గత 10 ఏళ్లు కేటీఆర్ చేసిన కృషి మరువలేని అన్నారు .ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు బ్రతకాలని వారు కోరారు .ఎన్నో ఐటి కంపెనీలను తెచ్చి హైదరాబాదును అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కె దక్కుతుందన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణానికి కృషి చేసి గురుస్వామి రాజు పూజారి పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్నికల కార్యశాల ఎన్నిక సమావేశం



**పిట్లం,జూలై23,(జనంసాక్షి):** మండల కేంద్రంలో బుధవారం భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు గుండా సాయిరెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరుణతార మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల నియమావళి పోలింగ్ బూత్ కమిటిల అర్హత గురించి వివరించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, మండల ప్రభారి మల్లు దేశాయ్,కన్వీనర్ నవీన్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి రాజు,నాయకులు అభినయ్ రెడ్డి,జగదీష్,శివాజీ రావు,మోహన్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన రైల్వే లైన్ మంజూరు..

- ఎంపీ అరవింద్‌కి లేఖతో తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్



**ఆర్మూర్, జులై 23 ( జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లాలో రైల్వే సౌకర్యాల విస్తరణకు సంబంధించి ఎంపీ అరవింద్ చొరవతో మరో ప్రాజెక్టుకి ముందడుగు పడింది.గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు – ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసి పలుమార్లు విన్నవించి వారి దృష్టికి తీసుకువచ్చారు. నూతన ప్రాజెక్టు మంజూరు అయిందని మంత్రి ఎంపీ అరవింద్‌తో లేఖలో తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని,డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా: సుభాష్



**పెద్ద కొడప్గల్ జులై 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, మాజీ ఎమ్మెల్యే అరుణతార ఆధ్వర్యంలో కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా సుభాష్, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ సింగ్ లను నియమించారు. నూతన అద్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ.. బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

# స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగరాలి

- సమన్వయంతో ఎన్నికల్లో సత్తా చాటాలి
- జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్





**రాయికల్ జూలై (జనంసాక్షి):** రానున్న స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసేలా సమన్వయంతో ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.రాయికల్ మండల కేంద్రంలో మండలం ఎంపీటిసి పరిధిల వారీగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ...త్వరలోనే స్థానిక ఎన్నికల నగరా మ్రోగే అవకాశం ఉన్నందున గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు అంత స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని, దీంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీసం విద్యుత్ దీపాలు పెట్టలేని స్థితిలో పంచాయితీలు ఉండడం విచారకరం అన్నారు. అలాగె అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని, 18 నెల్లా పాలనలో పూర్తి స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చెయ్యలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పల్లెల్లో పండగ వాతావరణం ఉండేదని, పారిశుదద్యం, హరితహారం, హరిత రక్షణ, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్‌ల ద్వారా చెత్త తరలింపు, డంపింగ్ యార్డ్‌లు ఇలా పల్లె ప్రగతికి కేసీఆర్ బాటలు వేస్తె, ప్రస్తుత ప్రభుత్వం బాతఖాని లతో కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ గత 18 నెలలుగా అండగా ఉంటూ అలుపెరుగనిపోరాటం చేస్తుందని, దానిలో బిఆర్ఎస్ శ్రేణుల సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్ఫూర్తితో గడప గడపకు ప్రభుత్వం వైఫల్యాలను తీసుకెళతూ గత పాలన కు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాను ప్రజలకు క్షేత్ర స్థాయి నుండి వివరించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, గులాబీ జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ బాధ్యులు, నాయకులు బర్కం మల్లేశం, తురగ శ్రీధర్ రెడ్డి, అనిల్, మహేశ్వర్ రావు, మాజీ ఏఎంసీ లు ఉదయశ్రీ, రాణి, రత్నాకర్ రావు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రికి తహసీల్దార్ల ద్వార యుఎస్పిసి వినతిపత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి) :** ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు డిమాండ్ చేశారు. యు.ఎస్.పి.సి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి మండల ఎమ్మార్వో కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని,వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యు.ఎస్.పి.సి జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నీరడి నారాయణ, శ్యామ్ కుమార్, విటల్, పాల్గొన్నారు.మొదలగువారు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలి



**మల్లాపూర్ జులై3 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో రానున్న స్థానిక ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్ పై కార్యాచరణ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిలు జగిత్యాల్ జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు , మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డెపెల్లి శ్రీనివాసన్ అలాగే మల్లాపూర్ మండల ప్రభారీ పీసు రాజేందర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీధర్మం వైపు మొగ్గు చూపుతుందని,నరేంద్ర మోడీ నాయకత్వంలో గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఇస్తున్నారు అని, బిజెపి లో కుటుంబ పాలన లేదని, స్థానిక ఎన్నికలలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని, దేశంలో ప్రతి పౌరుడు దేశాభివృద్ధికై పాటుపడాలని,దేశంలో ప్రతి పౌరుడి ఎదుగుదలే బిజెపి లక్ష్యమని, అది మనం నమ్మిన సనాతన ధర్మం తోనే సాధ్యమౌతుందని, మరియు త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బిజెపి కే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, నేటి నుండి బిజెపి ప్రతి కార్యకర్త ఒక ఆయుధం గా మారి స్థానిక ఎన్నికల్లో బీజేపి అంటే ఏంటో చూపాలని, రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి,బిజెపి ఉప అధ్యక్షులు గుయ్య మల్లేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి వాకిటి తిరుపతి, బిజెపి ఉప అధ్యక్షులు భూమా గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగ్లావత్ రాజేందర్, బిజెపి ప్రధాన కార్యదర్శి ఆకుల సతీష్ ,, కృష్ణమాచారి,కిషన్ మోర్చా అధ్యక్షులు కుర్మా రాజారెడ్డి, కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వేణు, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కరి రాజకుమార్ మరియు బూత్ అధ్యక్షులు గోవర్ధన్, శ్రీనివాస్,రాజగౌడ్,ఎర్ర రాజు,,కొడిమ్యాల రాజేందర్, ,మనోజ్, వెంకటేష్, రాజు, రాజశేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మరో మైలు రాయి

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి ) :** ప్రజా పాలనలో గత 18నెలల్లో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మహాలక్ష్మి పథకం 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి మరో మైలురాయిని నెలకొల్పుకున్న సందర్భంగా మంథని బస్ స్టేషన్ లో మహిళలతో కలిసి బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఏ ప్రదేశానికైనా ఉచితంగా వెళ్లే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టోలో పెట్టిన మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రోడ్లు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ఈ సందర్భంగా మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఇందిరా క్రాంతి పథకం ద్వారా కోటీశ్వరులను చేసేందుకు గాను కాంటీన్లు, కుటీర పరిశ్రమలు, ఆర్టీసీలో అద్దె బస్సులు నడుపుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందని అన్నారు. అంతే కాకుండా మహిళలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు మంజూరు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఈఆర్సి సలహాదారు కాచే శశిభూషన్, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్, కాసిపేట బాపు, డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య,నాయకులు నితీష్, శైలేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు, పాల్గొన్నారు.



# రానున్న ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి





**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** రానున్న సంస్థ గత ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఎంపిఆర్ కార్యాలయంలో బోధన్ రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో కార్యకర్తలు కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం విఫలం అయిందన్నారు. తెరాస ప్రభుత్వం పది సంవత్సరాలు లక్షల కోట్లు అప్పు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే డబుల్ అప్పులు చేస్తుందన్నారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడంలో, రైతు భరోసా, రైతులకు బోనస్ ఇవ్వడంలో, రైతులకు ఋణ మాఫీ చేయడంలో, రాజీవ్ యువ వికాస్ పథకంలో ఇలా ప్రతి ఒక్క పథకం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అందుకు ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారు. అందువల్ల బీజేపీ పార్టీ కార్యకర్తలు నాయకులు కావడానికి సిద్ధంగా ఉండాలని ప్రతి ఒక్కరు వార్డు మెంబెర్, సర్పంచ్, ఎంపీటీసీ, సొసైటీ డైరెక్టర్, చైర్మన్, గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని వడ్డీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకటేష్, మండల కార్యదర్శులు జయరాం, సౌందర్య కిరణ్, మాజీ అధ్యక్షులు మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడు సాయికృష్ణ ఆధ్వర్యంలో
## నర్సాపూర్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని నర్సాపూర్ నాలుగో వార్డ్ లో బుధవారం కాంగ్రెస్ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ సాయికృష్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ పర్యటించారు. ఈ మేరకు నర్సాపూర్ వార్డు పరిధిలో గల శిథిలమైన కల్వర్ట్ లను, పారిశుద్ధ వ్యవస్థను పరిశీలించడం జరిగింది. ఈ మేరకు వార్డులో నెలకొన్న సమస్యలను బానోత్ సాయి కృష్ణ మున్సిపల్ కమిషనర్ కు వివరించడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంట మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు ఉన్నారు.

## స్థానిక సంస్థల్లో గెలిపి లక్ష్యంగా పని చేయాలి



**నాగిరెడ్డిపేట,జూలై 23 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర బిజెపి నాయకులు బాణాల లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు.బుధవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మండలంలోని సర్పంచులు,పది ఎంపిటిసిలు ఒక జెడ్పిటిసి స్థానాన్ని బిజెపి అభ్యర్థులే కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కకార్యకర్త తానే అభ్యర్థిగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జ్ మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గసభ్యులు రాజ్ మోహన్ రెడ్డి,హనుమాన్లు నరేందర్ రెడ్డి,రామావత్ దేవి సింగ్, మండల ప్రధాన కార్యదర్శి కిషన్,నాయకులు రమావత్ గణేష్,జోడు రాజు భాస్కర్ పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**పిట్లం,జూలై23,(జనంసాక్షి) :** మండల పరిధిలోని రాంపూర్ కలాన్ గ్రామంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాం రెడ్డి తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు లక్ష్మయ్య, రాజు,లింగారెడ్డి,జలంధర్ గౌడ్,జంబూ రెడ్డి,లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శి భాస్కర్,ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



**సదాశినగర్ జూలై 23( జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ సదాశివనగర్ ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం జరిగింది . నూతనంగా లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా రెండవసారి కొప్పుల నర్సారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అలాగే రెండోసారి సెక్రెటరీగా వి కమలాకర్ రావును ఎన్నుకోవడం జరిగింది .ట్రెజరర్ కోతిలింబారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా డిస్టిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి మేడం ,సెకండ్ వైస్ గవర్నర్ నరసింహరాజు ,రీజనల్ చైర్ పర్సన్ సి అనిత మేడం, డిస్టిక్‌కో ఆర్డినేటర్ రాజన్న, డిస్టిక్ మెంబర్ నరసింహ అలాగే లైన్స్ క్లబ్ సభ్యులు గాదరి గంగారెడ్డి , లద్దు శ్రీనివాస్ రెడ్డి గారు రెడ్డి గారు వడ్ల రాజేందర్ నల్ల మహిపాల్ రెడ్డి, రాములు సార్ ,జనగామ గంగారెడ్డి, నల్ల బాయికాడ నారాయణరెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



**పిట్లం,జూలై23,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. శ్రావణమాసంలో ప్రతి రోజూ ఉదయం రామలింగేశ్వర స్వామికి అభిషేకం,అమ్మవారి ఆలయంలో ప్రతి మంగళవారం,శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్,కమిటి సభ్యులు తెలిపారు.అలాగే ప్రతి రోజు అభిషేకంతో పాటు గోత్ర నామాల ఉచ్చారణ,అభిషేకం కలదు అని తెలిపారు.

### కేటీఆర్ చేతుల మీదుగా
## లాప్టాప్‌ను కొండని ఆశిష్‌కు అందించారు



**ముస్తాబాద్ జూలై 23 (జనంసాక్షి) :** నందినగర్ లో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా నాగారంకు చెందిన సాయినాథ్ గౌడ్ గారు కేటీఆర్ చేతుల మీదుగా పోతుగల్ గ్రామనంకు చెందిన మాజీ ఎంపిటిసి కొండని బాలకిషన్ కుమారుడు కొండని ఆశిష్ (సిఎంఆర్ ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ విద్యార్థికి లాప్టాప్ అందచేసారు, వారి స్నేహితుడు పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపూరావు ,జితేందర్ రెడ్డి గారితో కలిసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



సిరిసిల్ల టౌన్ జూలై 23 (జనంసాక్షి) : సిరిసిల్ల ఎం.పీ.హెచ్.ఎస్ పెద్దూరు పాఠశాలలో ఆషాఢ మాసంలో జరుపుకునే బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగలో భాగంగా విద్యార్థిని విద్యార్థులందరూ గ్రామ దేవతల, పోతరాజు వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులందరూ బోనం ఎత్తుకొని, దేవాలయానికి వెళ్లి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు ప్రసాదించాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్, ఉపాధ్యాయ బృందం చక్రవర్తుల రమాదేవి గుండెల్లి రవీందర్ ,తోట శ్రీనివాస్ భాగ్యనగర్ మాధవి, లాకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నాగుల వీణ , నందాల శంకర్ ,రాజమల్లు, రవికుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆనారోగ్య మహిళకు ఆర్థిక సహాయం

- ఉదయం ఫౌండేషన్




రాయికల్ జూలై 23 (జనంసాక్షి): రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన తునికి జల (42) గత కొన్ని నెలలుగా షుగర్ మరియు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ టాబ్లెట్స్ తీసుకుంటుంది.భర్త రాజేశం 6 సంవత్సరాల క్రితం మరణించాడు. వీరిది నిరుపేద కుటుంబం. రేకుల షెడ్ లో ఉంటూ బీడీలు చుడుతూ జీవనం సాగిస్తోంది. అనారోగ్యం కారణంగా గత కొన్ని నెలల నుండి బీడీలు మానేసి మంచం పట్టి , హాస్పిటల్ కి వెళ్ళదామంటే డబ్బులు లేక ఉదయం ఫౌండేషన్ సంప్రదించాగా ఈ రోజు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పంచతి నరేష్, బాలరాజు, రాజేందర్, రాజశేఖర్, మహమ్మద్ అస్లాం, తోట రాజేష్ పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మెంగని భాల్ లక్ష్మి



ముస్తాబాద్ జూలై 23 (జనంసాక్షి): హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలిసిన మహిళ పట్టణ అధ్యక్షురాలు మెంగని బాల్ లక్ష్మి మనుమని నామకరణం కార్యక్రమానికి హాజరు కవడానికి కేటీఆర్ ను ఈనెల 27వ తేదీన జరిగే తన మనుమని నామకరణ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ మహిళా పట్టణ అధ్యక్షురాలు మెంగని బాల్ లక్ష్మి కలిసినట్లు తెలిపారు ,ఈ కార్యక్రమంలో,వారితోపాటు మెంగని స్వర్ణలత ఉన్నారు.

### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన యుఎస్‌పిఎస్



కథలాపూర్, జూలై 23,(జ నంసాక్షి) : కథలపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల మెజిస్ట్రేట్, తహసీల్దార్ వెన్న వినోద్‌కి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) పక్షాన పాఠశాలల విద్యా, ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యల పరిష్కారం కోరకు ఉద్యమంలో మొదటి దశలో భాగంగా తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో డిటియఫ్, టిఎస్ యూటియఫ్, టిపిటియఫ్ కథలపూర్ మండల బాద్యులు కృష్ణారావు, శశిధర్ ఖాలిద్ పాషా, రాజశేఖర్, రాజేష్, నజీర్ పాల్గొన్నారు.

# విద్యా శాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి..

- పెండింగ్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జిల్లా 23 (జనంసాక్షి) : ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పాఠశాలలు,ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతం అయ్యిందని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు.వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకుని రావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఇఓ,డిఇఓ, లెక్చరర్స్, ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలని,అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల, హాస్టల్స్ భవనాలుకు స్వంత భవనాలు నిర్మించాలన్నారు.




రు. పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలనీ, బడ్జెట్, చిన్న ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలన్నారు. విద్యా సంస్థల సమయానికి అనుగుణంగా అన్ని గ్రామాల నుండి బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలన్నారు.

# బిజెపితోనే గ్రామ స్వరాజ్యం సాకారం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

ముస్తాబాద్ జూలై 22 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలో ఫంక్షన్ బిజెపి మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ గ్రామ స్వయం పాలనతో స్వయం సమృద్ధి సాధిస్తేనే అసలైన స్వరాజ్యం సాకారమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ నమ్మారు. పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు అని అభివర్ణించారు. రాష్ట్రంలోని గ్రామాల్లో గాంధీ ఆశయాలకు పూర్తి భిన్నమైన పరిస్థితి. స్వయం పాలనకు తూట్లు పొడిచారు. స్వయం సమృద్ధి స్ఫూర్తిని దూరం పెట్టారు.మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరుగారుస్తోంది.గ్రామాభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ వైఖరి కాంగ్రెస్ కు భిన్నంగా ఏమీ లేదు. తెలంగాణ ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకే ప్రయత్నించింది. గ్రామసభలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసింది. ఫలితంగా రేషన్ కార్డు నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందే ఇల్లు వరకు అర్హతలున్న ఎంతోమంది నష్టపోయారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను సక్రమంగా ఉపయోగించలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి అని నమ్మి, గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేందుకు అనేక చర్యలు చేపట్టారు. కేంద్రంలో మన పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామాలకే ఇచ్చే ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పంచాయతీలకు కూడా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచడమే కాదు, ఈ నిధుల ద్వారా గ్రామాల్లో సంపద సృష్టికి ప్రత్యేక మార్గదర్శకాలు ఇచ్చారు. గ్రామాలలో మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, రైతు వేదికలు, హరితహారం కింద మొక్కలు నాటడం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అమలవుతున్నాయి. మంచినీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ కింద గ్రామాలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించింది. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ప్రతి గ్రామంలో పక్కా రోడ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించింది. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో ప్రతి సంవత్సరం భూవిస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.6000 ఇస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఎంఎస్పీని రెండింతలు పెంచింది. వడ్లు, పత్తి వంటి పంటలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. గ్రామాభివృద్ధి విషయంలో



మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్నా.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పనిచేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపర్చిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించండి.తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం సహకారం రూ.12 లక్షల కోట్లు ఉజ్వల యోజన కింద 12 లక్షల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు కేటాయించారు ఆవాస్ యోజన కింద 2.50 లక్షల పేదలకు ఇండ్లు కేటాయింపు.ప్రతి నెలా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2 కోట్ల పేదలకు ఉచిత బియ్యం.ఉపాధి హామీ పథకం కింద 56 లక్షల మందికి దినసరి వేతనం. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 80 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు.31 లక్షల రైతులకు ఏటా రూ.6000 చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి.ఆయుష్మాన్ భారత్ కింద ఏడాదికి ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, 83 లక్షల మందికి ప్రయోజనం. 75 లక్షల ముద్రా రుణాలు, మొత్తం రూ.70వేల కోట్ల రుణం. పీఎం స్వనిధి కింద 4 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు, మొత్తం రూ.1200 కోట్ల రుణం.రూ.6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ. ఎన్టిపిసి.పవర్ ప్లాంటుతో తీరిన విద్యుత్ కొరత. ఎమ్మెస్ పికి ధాన్యం, పత్తి సేకరణకు రూ.3 లక్షల కోట్లు.నిజామాబాద్లో పసుపు బోర్డు ప్రారంభం. చేనేత కార్మికుల కోసం రూ.1500 కోట్లతో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్.స్వచ్ఛ భారత్ కింద 31 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం. బీబీనగర్ లో ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ఆసుపత్రి. సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభం. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్, గోపి ముస్తాబాద్ మండల శాఖ బిజెపి సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మరియు వివిధ మోర్చాల నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు చారిత్రాత్మకం

చొప్పదండి, జూలై 23 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఉచిత బస్సు పథకం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.రాష్ట్రంలో మహిళలకు 6,680 కోట్ల రూపాయల విలువైన 200 కోట్ల మహిళా ఉచిత బస్ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసి బస్‌లలో ఉచితంగా ప్రయాణం కల్పించామన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ సేవలను కేటీఆర్, హరీష్‌రావులు జీర్ణించుకుంటలేరని, ఇంటి ఆడబిడ్డను గౌరవించని వారినుండి అంతకన్నా ఎక్కువగా ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. మహిళలు ,విద్యార్థులు ఉచిత బస్సులను విద్యా, ఉద్యోగాలు, జీవనోపాధి,




దైవ దర్శనాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు.ఇప్పటి వరకు 6,700 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉచిత బస్ ప్రయాణం కోసం విడుదల చేశామని రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళా సంక్షేమమే ప్రాధాన్యత అంశంగా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం శ్రీనివాస్, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

# భాజపా ఎస్సీ మోర్చా ఎవ్వరిని వరించేనో ?

- కోరుట్ల నియోజకవర్గానికి కేటాయించాలని నేతలు
- జిల్లా అధ్యక్ష పదవిని కోరుతున్న బత్తుల శ్రీనివాస్
- 25 సం"ల పార్టీ సేవలను గుర్తించాలని
- జిల్లా, రాష్ట స్థాయి నాయకులతో మంతనాలు



**ఇబ్రహీంపట్నం, జూలై 21, (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, జిల్లాలో అధిక సీట్లు కైవసం చేసుకునే లక్ష్యంతో భాజపా వివిధ మోర్చాలకు జిల్లా అధ్యక్షులను నియమించ నుంది. దీంతో జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఆసక్తి కరమైన చర్చ జరుగు తోంది. జగిత్యాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష పదవిని కోరుట్ల నియోజకవర్గం దక్కించుకుంటుందా? లేదా? అనే సరి కొత్త చర్చకు తెరలేపారు భాజపా నేత బత్తుల శ్రీనివాస్. ఈ కీలక పదవి తన నియోజకవర్గానికి దక్కాలని శ్రీనివాస్ బలంగా ఆశిస్తున్నారు.

**బత్తుల శ్రీనివాస్ రాజకీయ ప్రస్థానాన్ని చూసినట్లయితే**

కోరుట్ల నియోజకవర్గం నుండి బత్తుల శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో కొనసాగుతూ, పార్టీకి అంకితభావంతో సేవలంది స్తున్నారు. బత్తుల శ్రీనివాస్ 1999 నుండి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ )తో మొదలై, మెట్‌పల్లి ఖండ ధర్మ జాగరణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. 2003 నుంచి ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి నిరంతరం పనిచేస్తూన్నారు. క్రమ శిక్షణ కలిగిన నేతగా పార్టీలా మంచి గుర్తింపు పొందారు. వివిధ స్థాయిల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండల యువమోర్చా అధ్యక్షుడిగా రెండుసార్లు , మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు సమర్థవంతం పనిచేసి ,పార్టీ సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆయన ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ, జిల్లాలో ఎస్సీ మోర్చా కార్యకలాపాలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తు న్నారు. తన సుదీర్ఘ అనుభవం, నిస్వార్థ సేవ, ఎస్సీ వర్గాల పట్ల తనకున్న నిబద్ధత దృష్ట్యా, జగిత్యాల ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష పదవి కోరుట్ల నియోజకవర్గానికి దక్కుతుందని, తద్వారా ఆ పదవి తనకు లభిస్తుందని బత్తుల శ్రీనివాస్ బలంగా ఆశిస్తున్నారు. త్వరలోనే పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్ష పదవి శ్రీనివాస్ కు వరిస్తుందో? లేదో వేచి చూడాలి మరి.

# గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు

- సొంత ఖర్చులతో గ్రామాలలో అభివృద్ధి పనులు
- వారికి రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట,జూలై 23 (జనంసాక్షి):** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని ఇల్లందకుంట మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలుగకపోతే కొత్త లైట్లు వేయించడం, విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు చేయించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు, మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# అటో డ్రైవరు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి) :** ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, మానవత్వం లేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మంద రవి కుమార్ అన్నారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని,సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవనభృతి కల్పిస్తామని, సామాజిక ఆటో భద్రతను కల్పిస్తామని, నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లను నిండా ముంచిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఫ్రీ కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 87 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి సమాధుల పునాదుల మీద ఆర్టీసీలో సంబరాలు చేసుకుంటున్నారని, ఆరోపించారు. బుధవారం కామారెడ్డి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. స్థానిక ఎన్నికల ముందు మంచిర్యాలలో ఆటోల బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆ సభతో కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగుదాల సాయిలు, ఉమర్ ఖాన్, ఆల్తాఫ్ పాల్గొన్నారు.



### యూరియా నిల్వలను
## పరిశీలించిన వ్యవసాయశాఖ అధికారులు



**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలోని సహకార సంఘాలలో బుధవారం యూరియా లభ్యత, నిల్వల పరిస్థితి, స్టాక్ బోర్డు ప్రదర్శన తదితర అంశాలపై అదనపు వ్యవసాయ అధికారి అలీమ్ అహ్మద్, సాలూర మండల వ్యవసాయశాఖ అధికారిని కేతావత్ శ్వేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా, యూరియా లభ్యతకు సంబంధించి సమగ్ర సమా చారం వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా సంఘాల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించేందుకు రాష్ట్ర నియంత్రణ నంబర్: 8977741771 మరియు జిల్లా నియంత్రణ నంబర్: 8977751952లను ప్రతి సంఘ ప్రాంగణంలో గల స్పష్టమైన ప్రదేశంలో ప్రదర్శించాలనీ ఆదేశించారు.

## సాలూర బిజెపి నాయకుల సమావేశం



**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** సాలూర మండల బిజెపి కార్యకర్తల సమావేశం బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు రవుబ గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న సంస్తాగత ఎన్నికలలో బిజెపి నాయకులు అనుసరించాల్సిన ప్రణాళికలపై పార్టీ నాయకులు కార్యకర్తలతో చర్చించారు. అలాగే బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులతో పాటు బిజెపి నాయకులు అశోక్ గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### పౌల్ట్రీ ఫారంలో
## యూరియా వాడకంపై తనిఖీ చేసిన అధికారులు



**ఎడపల్లి, జూలై 23 ( జనంసాక్షి ) :** తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని మహమ్మద్ నయీమ్ పౌల్ట్రీ ఫారంలో యూరియా వాడకంపై మండల అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాద్రి, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్, మండల ఎస్సై ముత్యాల రమలు కలిసి పౌల్ట్రీ ఫారంను పరిశీలించగా అందులో ఎలాంటి యూరియా నిలువలు లేవని గుర్తించడం జరిగింది. పౌల్ట్రీ ఫారాలలో యూరియా వాడకం నిషిద్ధమని అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఎడపల్లి మండల తహశీల్దార్ హెచ్చరించారు.

### నాగిరెడ్డిపేటలో
## బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నాగిరెడ్డిపేట్ జూలై 23 (జనంసాక్షి):** బిఎంఎస్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల బిఎంఎస్ ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 70వ వార్షికోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా కోశాధికారి మాట్లాడుతూ బిఎంఎస్ యూనియన్ దేశంలోనే అతిపెద్ద ట్రేడ్ యూనియన్ అని,కులమతాలకు,బేధం లేకుండా రాజకియాలకు అతీతంగా నిరంతరం కార్మికుల కోసం పనిచేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్



**గంభీరావుపేట జూలై 23 (జనంసాక్షి) :** గంభీరావుపేట మండలంలోని నాగంపేట గ్రామ శివారులో మూడుముక్కల పేకాట ఆడుతున్నారు అని సమాచారం మేరకు ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో వెళ్లగా అక్కడ నాగంపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ ఉండగా బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టుకుని పేకాట ముక్కలు 11,500 నగదు, మూడు బైకులు రెండు సెల్ ఫోన్స్ స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్ఐ తెలిపారు.

## మత్తల్లు దుంకుతున్న చెక్ డ్యాముల



**ముస్తాబాద్ జులై 23 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం కొండాపూర్, రామలక్ష్మం పల్లె, తుర్కపలే, గ్రామాలలో ఒకరోజు వర్షానికి చెక్ డ్యాములు నిండి మతాలు దుకుతున్నాయి , రైతులు ఆనందం వ్యక్తం చేస్తూనరు .

## స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి నాయకుల సమావేశం



**బోధన్, జూలై 23 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ప్రణాళికపై బుధవారం ఎడపల్లి మండల బిజెపి నాయకుల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల విజయానికి ప్రతీ ఒక్కరు విషయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను కైవసం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బిజెపి అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, మండల ప్రభారి నాగుల లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, జిల్లా కార్యదర్శి రామచందర్, ప్రధాన కార్యదర్శిలు గెంటే శ్రీనివాస్, సాయివేణు, మల్లెపూల శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కేంద్ర హెూంశాఖమంత్రి

## బండిసంజయ్‌ని కలిసిన మధ్యాహ్న భోజన కార్మికలు



**ముస్తాబాద్ జులై 23 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల గురించి ఢిల్లీ వెళ్లడం జరిగింది కరీంనగర్ జిల్లా ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్రం హెూంసాయ శాఖ మంత్రి ని ఢిల్లీలో కలినట్లు తెలిపారు కొట్టే సతోస మధ్యాహ్న భోజనం సంబంధించిన కేంద్రం బడ్జెట్ గురించి రైస్, రాగిజావ, గురించి ఇచ్చే జీతాల గురించి పిల్లలకి ఇచ్చే మెస్ బిల్లుల గురించి వివరించినట్లు, సమక్షలన్నిటి గురించి గంటసేపు కూర్చోబెట్టి చర్చించడం జరిగింది, రేపు విద్యాశాఖ కేంద్రం మంత్రిని రేపు తీసుకెళ్లి మాట్లాడడం జరుగుతుంది, మధ్యాహ్న భోజన కార్మికులతో బండి సంజయ్ భోజనం చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నట్లు తెలిపారు.

## సిపిఎస్ రద్దు చేయాలి




**రాయికల్ జులై23 (జనంసాక్షి):** సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. రాయికల్ మండలం ఇటిక్యాల, బోర్నపల్లి, చింతలూరు, వడ్డే లింగాపూర్లలో ఉపాధ్యాయులను కలిసి బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు. సీపీస్ ఉపాధ్యాయుల డిఎ బాకాయలు ప్రతి నెల చెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్‌లు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సభ

**మేడిపల్లి, జులై 23 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ రోజు మేడిపల్లి మండల కేంద్రంలోనీ పిఎన్ఆర్ గర్డెన్లో మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతితులుగా రాజన్న సిరిసిల్ల అద్యక్షులు రేడ్డబోయిన గోపి,జగిత్యాల జిల్లా కిషన్ మోర్చ అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి పాల్గొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పని చేయాలని కార్యకర్తలకు సలహాలు. సూచనలు ఇచ్చారు అలాగే మండల అద్యక్షులు సురేష్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి మరియు మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి యూరియా,డిఎపి ఎరువులపై కేంద్రం ఇస్తున్న సబ్సిడీల గురించి గడప గడపకు తిరిగి ప్రతి ఒక్కరికి వివరించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతితులగా రెడ్డబోయిన గోపి, చిట్యాల సురేష్. పార్లమెంటు జాయింట్ కన్వీనర్ దశరథ రెడ్డి,భీమారం మండల అధ్యక్షులు నాగం శివ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు మ్యాకల రాజు,బత్తుల రమేష్, తౌటి తిరుపతి రెడ్డి,మామిడి ధర్మారెడ్డి, కటిపెల్లి జగన్ రెడ్డి,కొప్పెర లింగారెడ్డి,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, బుత్ అద్యక్షులు కార్యకర్తలు మరియు సోషల్ మీడియా కన్వీనర్ నీలం గంగాధర్ పాల్గొని ఈ కార్యక్రమమంలో పాల్గొన్నారు.



## కర్షక్ బీఈడీ విద్యార్థులు చూపిన ప్రతిభ ఎంతో గొప్పది

- **తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి) :** కామారెడ్డి కర్షక్ బీ ఎడ్ కళాశాల విద్యార్థులను అభినందించిన తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ ఇటీవల తెలంగాణ యూనివర్సిటీ నిర్వహించిన స్నాతకోత్సవంలో వరుసగా ఐదు సంవత్సరాలు తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన 2015, నుండి 2019, సంవత్సరాలకు గాను వరుసగా 5 బంగారు పథకాలను అందుకొని కామారెడ్డి జిల్లా పేరు ను యూనివర్సిటీ స్థాయిలో అగ్ర పథాన నిలిపి జిల్లాకే గర్వకారణమై జిల్లాకు గొప్ప గౌరవాన్ని తీసుకువచ్చిన,కర్షక్ బి యి డి కళాశాల విద్యార్థుల ను తెరవే జిల్లా అధ్యక్షులు బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో మెమొంటో శాలువా ప్రశంసా పత్రం బంగారు పతకంతో అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా ఐదు సంవత్సరాలు తెలంగాణ యూనివర్సిటీలో ప్రథమంగా నిలిచి బంగారు పథకాలను సాధించి కామారెడ్డి జిల్లాకు గొప్ప పేరును తీసుకువచ్చిన సందర్భంగా విద్యార్థులను అభినందిస్తున్నామని అన్నారు.క్రమశిక్షణలో పోటీ విజయాలలో మేటిగా నిలిచి బంగారు పథకాలను సాధించిన బీఈడీ కళాశాల విద్యార్థులు స్వాతి,నాగరాణి,నవ్య,సౌందర్య,లోహిత,తెలంగాణ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవంలో విజయ దుందుభి మోగించారన్నారు.ఇంతకుముందు ఎన్నోసార్లు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ కళాశాల ఎన్నో బంగారు పథకాలను సాధించినప్పటికీ వరుస స్థాయిలో ఐదు బంగారు పతకాలు కళాశాల విద్యార్థులు సొంతం చేసుకోవడం తెలంగాణ యూనివర్సిటీ చరిత్రలో చెప్పుకోదగ్గ అంశంగా గఫూర్ శిక్షక్ పేర్కొన్నారు.ఈ కళాశాల తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర కూడా ఎంతో గొప్పదని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదగా వరుసగా ఐదు సంవత్సరాలకు గాను ఐదుగురు విద్యార్థులు బంగారు పథకాలను అందుకోవడం విద్యార్థుల క్రమశిక్షణ అధ్యాపకుల నిబద్ధతతో కూడిన బోధన కళాశాల పనితీరు, ఫలితంగా కర్షక్ బీఈడీ కళాశాలకు ఐదు పథకాలు సొంతమయ్యాయని అన్నారు. విలువలతో కూడిన విద్య ఛాత్రో పాధ్యాయులు రేపటి సమాజంలోకి వెళ్లి నేర్పించాల్సిన అంశాలు ఈ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా రూపుదిద్దబడి సమాజ సేవలో భాగస్వాములు అవుతుండడం ఎంతో ప్రశంసనీయ విషయమన్నారు. ఈ కళాశాల కామారెడ్డి కె ఒక ఆణిముత్యంగా నిలుస్తుండడం హర్షనీయమన్నారు.ఈ కళాశాల చేస్తున్న సేవ విద్యార్థుల ప్రతిభను గుర్తించి అభినందించామని అన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధులు పీతాంబర్, నాగభూషణం,చంద్రకాంత్,రామచంద్రం,శ్యామ్ కుమార్, మౌర్య, రవీందర్ కౌడి,పాల్గొన్నారు.



## విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దు..

- **ప్రతి రోజు దిన చర్యగా వాహనదారులకు అవగాహన**
- **శభాష్ అనిపించుకుంటున్న ఎంవిఐ వివేకానంద రెడ్డి**

**ఆర్మూర్, జులై 23 ( జనంసాక్షి):** మానవ తప్పిదాలతో అజాగ్రత్తగా వాహనాలను నడిపి వాహనదారులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని ఆర్మూర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి హితవు పలికారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మోటార్ వాహన తనిఖీ అధికారి కార్యాలయంలో వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ పరీక్షలు, వాహన ఫిట్నెస్ సేవలను అందించడమే కాకుండా రోజువారీగా కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చే వారికి డ్రైవింగ్ పరీక్షల ప్రాంగణంలో అవగాహన కల్పిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు టూవీలర్ నడిపేవారు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనలు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని గుర్తు చేశారు.హెల్మెట్, సీట్ బెల్ట్ వాహనదారుడి ప్రాణానికి శ్రీరామరక్ష లాంటిదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మరో కారణంగా చెప్పారు.రోడ్డుపై గుండ్రాకార గుర్తులు వాహన పరిమితులను, త్రిభుజ ఆకార గుర్తులు ముందస్తు హెచ్చరికలను,చతురస్ర గుర్తులు విషయాల సారాంశం తెలియజేస్తూ వాహనదారులను పోలీసులా అప్రమత్తం చేస్తుందన్నారు.రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వ్యక్తిని ప్రథమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు.గాయాల పాలైన వ్యక్తిని మొదటి గంటలోగా( గోల్డెన్ అవర్) ఆస్పత్రికి తరలిస్తే 90 శాతం మేరకు వ్యక్తి ప్రాణాలు కాపాడవచ్చన్నారు.క్షతగాత్రుని ఆస్పత్రికి తరలించి కాపాడిన వ్యక్తికి గుడ్ సమ్మరీటన్‌లా కింద చట్టపరంగా రక్షణతో పాటు, అట్టి వ్యక్తికి అవార్డులు,రివార్డులతో ప్రభుత్వాలు ప్రోత్సహిస్తాయన్నారు.ప్రతి కుటుంబంలో సెలబ్రిటీ లాంటి వ్యక్తిని రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోకుండా వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.



# సింగరేణి కార్మికుల సొంతింటి కల హామీని నెరవేర్చండి

• ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ.పీ.ఆనంద్‌వర్ధన్ ..

**గోదావరిఖని, (జనంసాక్షి):** తెలంగాణ సీఎం సింగరేణి కార్మికులకు ఇచ్చిన సొంతి ంటి కలను నెరవేర్చాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ.పీ. ఆనంద్‌వర్ధన్ కోరారు.సింగరేణి సంస్థలో పనిచేసి పదవీవిరమణ పొందిన కార్మికుల కు సొంత ఇల్లు లేక నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సింగరేణి కార్మికుల పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో పనిచేసి సొంత ఇల్లు కట్టుకోలేని దుస్థితి ఎంతోమంది కార్మికుల్లో కొట్టుమిట్టాడుతుందన్నారు.సింగరేణిలో కార్మికుల నివాసం కొరకు యాజమాన్యం క్వార్టర్లను నిర్మించడం జరుగుతుందని, కానీ..కార్మికులు రిటైర్డ్ అయిన తరువాత వారికి సొంతగ ఇల్లు లేక కిరాయలకు ఉంటున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణి యాజమాన్యం కార్మికులకు సొంత ఇంటి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని ఆనంద్‌వర్ధన్ సూచించారు.గతంలో ఉన్న ప్రభుత్వం కార్మికులకు సొంత ఇంటి కలను నెరవేర్చలేకపోయిందని, ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చాలని ఆనంద్‌వర్ధన్ కోరారు.

కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చడం కొరకు గుర్తింపు సంఘం నాయ కుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం సెక్రెటరీ జనరల్, మినిమమ్ వేజ్‌బోర్డు చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ కృషి చేయడం సంతోషించతగ్గ విషయ మని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డిని సొంత ఇంటి కల విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కలిసి మెమోరాండం ఇవ్వాలని ఆనంద్‌వర్ధన్ కోరారు.

## మార్కెట్ కమిటి అభివృద్ధికి నిధులు



**పిట్లం, జులై23, (జనంసాక్షి):** వ్యవసాయ మార్కెట్ కమిటి అభి వృద్ధికి నిధులు మంజూరు అయినట్లు మార్కెట్ కమిటి చైర్మన్ మనోజ్ తెలిపారు.బుధవారం మార్కెట్ కమిటిలో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.నిజాంసాగర్ మార్కెట్ కమిటికి రూ. 51లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,పిట్లం మార్కెట్ కమిటీ కంపౌండ్ గోడ మరమ్మతుల కోసం రూ.21 లక్షలు,15లక్షలతో డ్రైయర్ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.నిధులు మంజూ రుకు సహకరించిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావ్ కు మార్కెట్ కమిటి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రామునిగుండాలను పరిశుభ్రం చేసిన సిబ్బంది



**గోదావరిఖని, (జనంసాక్షి) :** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పర్యాటక కేంద్రమైన రామునిగుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు.పిచ్చి చెట్లు, పొదలను తొలగించారు.పర్యాటక కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులను కోరారు.అంతకుముందు యైటింక్లయిన్‌కాలనీలో రహదారి వెంబడి పిచ్చిచెట్లు, పొదలు తొలగించారు. జనగామలో ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, తడిచెత్త, పొడిచెత్త చేయడం, హోమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, సానిటరీ ఇన్ స్పెక్టర్లు నాగభూషణం,కిరణ్,వార్డు అధికారులు, ఎన్విరా న్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్వేత, ఆర్‌పిలు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు పునరుద్ధరణకు చివరి అవకాశం

• ఆర్జీ-1 పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకోనేందుకు చివరి అవకాశం కల్పి స్తున్నట్లు ఆర్జీ-1 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నవంబర్‌లో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు ఆర్జీ-1 ఏరియాలో 494 మంది అందజేయలేదన్నారు. పాక్షికంగా లైవ్ సర్టిఫికెట్ సమర్పించిన ఉద్యోగులు 745 మంది అని తెలిపారు.కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వారికి వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. తక్ష ణమే సంబంధిత ధ్రువపత్రాలను ఆన్‌లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధ రణ చేయించు కోవాలని సూచించారు.ఇతర వివరాల కోసం ఆర్జీ-1 ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించాలని పర్సనల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## దేమికలాన్‌లో వాంతులు, విరేచనాలతో ఇద్దరు మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 23 (జనంసాక్షి) :** వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు అతిగా ప్రబలుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో వాంతులు, విరోచనాలతో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం దేమికలాన్ లో చోటు చేసుకుంది. కలుషిత నీరు త్రాగడమే కారణమై ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన కొనింటి చిన్న భూమయ్య (60), మెట్టు స్వామి (32) తీవ్ర వాంతులు, విరేచనాలతో మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గత మూడు రోజులుగా గ్రామంలో పదుల సంఖ్యలో గ్రామస్తులు విరేచనాలు, వాంతులతో బాధపడుతున్నారని, పలువురి పరిస్థితి విషమించడంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్టీపీసీలో బీఎంఎస్ 70వ వార్షికోత్సవం



**రామగుండం, జనంసాక్షి :** 70సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్థాపన దినోత్సవ ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2 వద్ద తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్టీపీసీ యూనిట్ అధ్యక్షులు బందారి కనకయ్య జెండా ఆవిష్కరించారు. కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.దీనికి ఎన్టీపీసీ యూనిట్ ప్రధాన కార్యదర్శి గొల్లూరి పురుషోత్తం ఆధ్వర్యములో వర్కింగ్ ప్రెసిడెంట్ త్రిదండపాణి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ దాసరి రాజు కుమార్, కోశాధికారి లెక్కల పవన్, ఆర్గనైజర్ కంద లోకనాథం, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ హరి రాజిరెడ్డి, సెక్రెటరీ మేకల సదానందం, సత్యనా రాయణ పాల్గొన్నారు.అధిక సంఖ్యలో కార్మికులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## మొక్కల సంరక్షణ బాధ్యత అందరిదీజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (జనంసాక్షి):** ప్రకృతిలో మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి మొక్కల సంరక్షణ బాధ్యతను అన్ని శాఖల వాళ్ళు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సంభాషించారు. వారి సామర్థ్యాలను పరీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో గుణకారాల కృత్యాలను చేయించారు.ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్, ఇతర విద్యాశాఖ కార్యక్రమాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫారం లు అందాయా లేదా అన్న విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను కనుక్కున్నారు. పాఠశాల ప్రాంగణంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మండల విద్యాధికారి ఎల్లయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ వేణుగోపాల్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంగా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3లో బీఎంఎస్ ఆవిర్భావదినోత్సవం



**గోదావరిఖని, (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసీపీ-3 మైన్స్, 8వ కాలనీ యూనియన్ కార్యాలయంలో 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి కుమార స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన బీఎంఎస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు చవ్వ మహేష్, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వై.సారంగపాణి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి కుమార స్వామి మాట్లాడుతూ బిఎంఎస్ యూనియన్ ఆవిర్భవించి బుధ వారంతో 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలో అతిపెద్ద కార్మిక శక్తిగా ఎదిగిందన్నారు.దేశంలో అతి ఎక్కువ మంది కార్మికులు సభ్యత్వంతో కార్మికుల సభ్యత్వం కలిగిన ఏకైక సంఘం బిఎంఎస్ యూనియన్ మాత్రమేనని అన్నారు.సింగరేణిలో కార్మిక పోరాటాలను విజయవంతంగా ముందుకు నడిపిస్తూ కార్మికులతో మమేకమవుతున్న బీఎంఎస్‌ను రానున్న కాలంలో బలోపేతం చేసి అగ్రభాగాన నిలపటానికి నిరంతరం పోరాడు తున్న కార్మికులకు..కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఘనంగా సన్మానించారు.అనంతరం సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాలరావు, కేంద్ర కోశాధికారి ఆకుల హరిన్, ఏరియా కార్యదర్శి గట్టు శ్రీనివాస్, శివాజీ, రవి, శ్రీనివాస్, తుంగ జనార్ధన్, నరేష్, మల్లికార్జున్, లింగంనాయక్, పాల్గొన్నారు.

## డంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఆరుగురు వ్యక్తులను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్‌దుర్వ ముందు హాజరుపరిచారు.ఒక్కొక్కరికి రెండు వేల చొప్పున ఐదుగురికి రూ.10వేల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన బొంకురి శ్యామ్‌సుందర్‌కు మూడురోజులు జైలు శిక్ష విధించారు.కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారని ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు తెలిపారు.

## ఆషాఢమాస బోనాల జాతర..




**గోదావరిఖని, జనంసాక్షి :** ఆషాఢమాసం బోనాల జాతర సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గన్ముక్కుల మహాలక్ష్మి-తిరుపతి దంప తుల ఆధ్వర్యంలో ఘనంగా బోనం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.నగర మాజీ మేయర్ బంగి అనిల్‌కుమార్, మాజీ కార్పోరేటర్లు పాతపల్లి ఎల్లయ్య, పొన్నం లక్ష్మణ్‌గౌడ్, సర్వేష్, , 50వ డివిజన్ ప్రజలు, మహిళలు, యువకులు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంది రైతులు అధైర్యపడవద్దు

- జిల్లా సహకార అధికారి టి రామకృష్ణ



**ఎల్లారెడ్డిపేట, జూలై 23,(జనంసాక్షి) :** సహకార సంఘాల ద్వారా అందించే యూరియా గోదాంలలో అందుబాటులో ఉందని రైతులు అధైర్యపడవద్దని జిల్లా సహకార అధికారి టి. రామకృష్ణ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని ఎల్లారెడ్డిపేట, తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బుధవారం జిల్లా సహకార అధికారి టి. రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్‌లు పరిశీలించారు. రైతులకు ఈ సీజన్‌కు సరిపడే యూరియా సకాలంలో అందించడం జరుగుతుందన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక సహకార సంఘానికి 445 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట, సర్వేపల్లి గోదాంలలో 1524 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘానికి 263 టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు. తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘం తిమ్మాపూర్, గొల్లపల్లి గోదాంలలో 1721 యూరియా బస్తాలు అందుబాటులో ఉందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, కొరత లేదని, రైతులకు సరిపడే యూరియా ఇవ్వడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా సహకార అధికారి టి. రామకృష్ణ తెలిపారు. అధికారుల వెంట తిమ్మాపూర్, ఎల్లారెడ్డిపేట సంఘ సెక్రటరీలు శశివర్ధన్, కిషోర్, సంఘ సిబ్బంది రాఘవేందర్ ఉన్నారు.

## విద్యసంస్థల బంద్ విజయవంతం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్




**ఎల్లారెడ్డిపేట, జూలై 23,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విద్యసంస్థల బంద్ విజయవంతం జరిగిందని బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ అన్నారు. మనోజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈవో, డిఈవో పోస్టుల భర్తీ చేయాలన్నారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్సమెంట్ నిధులు విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, గురుకులాలలో ఆశాస్త్రీయంగా తీసుకువచ్చిన సమయపాలనను మార్చాలన్నారు. బేస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు కావాలని, విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్‌పాసులు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్ పోస్టుల భర్తీ చేయాలని ఎన్ఈపి-2020 తెలంగాణ అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, రాహుల్, పవన్, శివ పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారీని పర్యవేక్షించిన ఎంపీడీఓ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 23 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, బీసీ వసతి గృహాలలో దోమల మందు పిచికారి చేయడంతో బీర్కూర్ ఎంపీడీఓ మహేబూబ్ బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో విద్యార్థులకు దోమల బెడద ఉండకూడదన్న ఉద్దేశంతో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయన వెంట బీర్కూర్ పంచాయతీ కార్యదర్శి ద్యానబోయిన గంగారాం ఉన్నారు.

## కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం





**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 23 (జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం రోజు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలత, కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తనిఖీలో భాగంగా కమీషనర్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. అనంతరం, కమీషనర్ మహిళా పోలీస్ స్టేషన్లోని "షీ టీం" కార్యాలయాన్ని సందర్శించి, వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. భరోసా సెంటర్ సభ్యులతో మాట్లాడి, ఇటీవల వారు సేవలు అందించిన కేసుల వివరాలను, అలాగే "భూమిక" ద్వారా బాధితులకు అందించే కౌన్సిలింగ్ వివరాలను తెలుసుకున్నారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని ఈ సందర్భంగా నూతన కానిస్టేబుళ్లకు కమీషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటెనెన్స్, పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేసిన పోలీస్ కమీషనర్, ఇన్‌స్పెక్టర్ పి. శ్రీలతతో పాటు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సైలు డి. మనీషా, సిహెచ్ రాజన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి



**ఎడపల్లి, జూలై 23 ( జనంసాక్షి ) :** భారత వాతావరణ శాఖ రిపోర్ట్ ప్రకారము రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురువనున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాద్రి స్పష్టం చేశారు. బుధవారం కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరోజు రేపు ఎల్లుండి అనగా 23వ తారీకు 24వ తారీఖు 25వ తారీకు 26 రోజున నిజామాబాద్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందన్నారు.. ఈ మూడు రోజుల్లో అతి భారీ వర్షాల వలన ఉరుములు మెరుపులు మరియు పిడుగులు కూడా రావచ్చని వాతావరణ శాఖ తెలియజేసిందని కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రాకూడదన్నారు. అలాగే చేపలు పట్టేవాళ్ళు, ఇతర పనుల గురించి చెరువు కట్టలకు వెళ్లకూడదని తహసీల్దార్ దత్తాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమ, ఆర్ఐ ప్రకాష్, ఇరిగేషన్ అధికారి, ఎంపీఓ మన్మోహన్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నర్సాగౌడ్‌కు లేదు

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు లేని ప్రోటో కాల్ మాకెందుకు
- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్



**ఎల్లారెడ్డిపేట, జూలై 23,(జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విర్శించే స్థాయి రౌడి షీటర్ బండలింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాల్ రాజ్‌నర్సాగౌడ్‌కు లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుషేక్‌గౌస్ అన్నారు. ముఖ్యమంత్రిపై తప్పుడు ఆరోపణ చేసిన నర్సగౌడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాహుల్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రోటో కాల్ ప్రోటోకాల్ అంటూ రాద్దాంతం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు గతంలో వారు చేసిన బాగోతాలు గుర్తు చేసుకొని మాట్లాడడం నేర్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు గౌస్ అన్నారు. జిల్లాలో గడి పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు లేని ప్రోటోకాల్ సిరిసిల్ల శాసనసభ నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డికి ఎందుకు ఉండదని ప్రశ్నించారు. కేకే మహేందర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి గుండెలాంటి వారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్య భూమిక వహించిన కేకే మహేందర్‌రెడ్డికి అన్ని ప్రోటోకాల్ ఉంటాయన్నారు. నర్సాగౌడ్ గ్రామ సర్పంచ్‌గా మీ అమ్మతో పాటు తాను మూడు పర్యాయాలు విడతలవారిగా సర్పంచ్ పదవిలో ప్రోటో కాల్ తుంగలో తొక్కి కొనసాగలేదా అని వారు ప్రశ్నించారు. గతంలో కాళ్లకు చెప్పులు లేని బిఆర్ఎస్ లీడర్లు ప్రస్తుతం కార్ల మీద తిరుగుతున్నారని, గతంలో ఇల్లు లేని వారు మూడు నాలుగు అంతస్తుల బిల్డింగులు కట్టారన్నారు. ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటిఆర్‌లతో పాటు ఈ ప్రాంత నాయకులు విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్ల కొలది రూపాయలు కూడగట్టుకున్నారన్నారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికి తెలిసిందేనన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన నాయకులపై అధికారులకు ఫిర్యాదు చేసి త్వరలోనే సమగ్ర విచారణ జరిపించి అవినీతి సొమ్మును రాబట్టి అందరిని జైల్లో పెట్టిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఎడ్ల రాజ్‌కుమార్, రొడ్డ రామచంద్రం, బాలు యాదవ్, ఎండి హైమద్, వంగ మల్లారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, ఇమాం, చంద్రయ్య, బాలరాజ్ రమేష్‌గౌడ్, చెరుకు ఎల్లయ్య యాదవ్, సిరిపురం మహేందర్, నరేందర్‌లు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన డిసిఓ రామకృష్ణ



**గంభీరావుపేట జూలై 23 (జనంసాక్షి) :** గంభీరావుపేట మండలంతో పాటు గాసింగవరం గ్రామంలోనీ ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఫర్టిలైజర్ షాపు డిసిఓ రామకృష్ణ తోపాటు గంభీరావుపేట ఏవో సలావుద్దీన్ తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా రైతులకు అందుబాటులో ఉన ఎరువులు విత్తనాలు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు లైసెన్సులను తనిఖీ చేశారు. రైతులకు న్యాయమైన గుర్తింపు పొందిన కంపెన్ విత్తనాలు మాత్రమే అమ్మాలని తెలియపరిచారు,వీరితోపాటు ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈవో రాజిరెడ్డి వారి సిబ్బంది ఉన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి..

## కలెక్టర్ కోయ శ్రీహర్ష..



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్‌పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్‌పూర్ మండలం రొప్పికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,జడ్పిహెచ్ఎస్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీ. హెచ్. సి. సబ్ సెంటర్,కమన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాలను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ.ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు.

గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు.పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కమాన్‌పూర్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రొంపికుంట పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని, ప్రతి విద్యార్థికి రీడిరగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు.రొప్పికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా, 55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, 153 ఇండ్లు పెండిరగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి) యాప్ లో ఇందిరమ్మ లబ్ది దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు.

ఫీవర్ సర్వే ఎలా జరుగుతుంది, బరువు, ఎత్తు తక్కువ పిల్లలు ఎంతమంది ఉన్నారు వంటి వివరాలను పేరపల్లి పల్లె దవాఖానాలో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు.కమాన్‌పూర్ పి. హెచ్. సి.సందర్శించిన కలెక్టర్ అసంక్రమిత వ్యాధులపై మండలంలో ప్రణాళిక ప్రకారం సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. టీబీ కేసులకు సంబంధించి మరోసారి సమగ్ర కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పి. హెచ్.సి లో ఔట్ పేషెంట్ సేవలు పెంచాలని అన్నారు.తేలు,పాములు కుడితే, కుక్కలు, కోతులు కరిస్తే అందించాల్సిన మందుల స్టాక్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.కమాన్‌పూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవిసింగ్, కమాన్‌పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి,పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డి. ఈ. దస్తగిరి,ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం లేకుంటే ఎలా?

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 23 (జనంసాక్షి) :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం లేకుంటే ఎలాగని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు కావాల్సిందేనని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డైట్ ప్లాన్ ను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూళ్లను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ విషయమై ప్రశ్నించారు. ప్రతీ రోజు డైట్ ప్లాన్ ప్రకారం పిల్లలకు భోజనం అందించేలా చూడాలని, పూర్తి స్థాయిలో మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎంలు సమ్మిరెడ్డి, నిజాముద్దీన్ లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న తుది దశ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన జరగాలన్నారు. అనంతరం కలెక్టర్ ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు సందర్శిస్తారు, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఇమ్యూనైజేషన్, రక్త పరీక్షలు, టీ.బీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాల అమలు తీరు, పీ హెచ్ సీ పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల తోడ్పాటుతో పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హితవు పలికారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి తగు చికిత్సలు చేయాలని సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా, ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించిన కలెక్టర్, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఇప్పటివరకు ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించి రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.




# మద్దికుంట గ్రామంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ,ఒంటరి మహిళ చేయూత పెన్షన్ దారులు సమావేశం

## - ఈనెల 25.న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) : ఈనెల 25న పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగే వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల ఆసరా పింఛన్ల పెంపు కొరకు తలపెట్టిన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాటసమితి జాతీయ కోర్ కమిటీ చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు ఎల్ గోపాల్ రావు పిలుపునిచ్చారు.సోమవారం మండలం లోని రేగడి మద్దికుంట గ్రామం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం రఘుపతి,ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ ఎల్,గోపాల్ రావు పాల్గొని చేయూత పెన్షన్ దారుల హక్కుల కోసం గోపాల్ రావు మాట్లాడుతూ తెలంగాణలోని వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల , నరముల బలహీనత కలిగిన వారందరికీ ఆసరా పింఛన్లు పెంపుదల చేయాలని,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగంగా ఆగస్టు 13న హైదరాబాదులోనిర్వహించి తలపెట్టిన వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల,ఆసరా పెన్షన్ల పెంపు బహిరంగ సభను విజయవంతం చేయడంలో భాగంగా మండలాల వారీగా జరుగుతున్న సన్నాహ సదస్సుల్లో భాగంగా ఈనెల 25,న పెద్దపల్లి లో జరిగే సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో మేకల రాజయ్య, రామ్ చందర్ రెడ్డి, ఏలుగు కుమార్, పెగడ రాజమౌళి, సింగారపు మహేశ్వరి, లక్ష్మి, మల్లేశ్వరి తో పాటు వృద్ధులు వితంతువులు ఒంటరిమహిళలు వికలాంగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండాలి లక్ష్యం వైపు పయనించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు,మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలన్నారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు,ఇంటర్, డిగ్రీ కళాశాలలు,

ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్,ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలన్నారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు,యువతకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశామన్నారు.యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ రజిత,డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్,డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన నాయకులు

**యైటింక్లయిన్ కాలనీ జూలై 23 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా లో బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను ఘనంగా జరిగాయి. బుధవారం ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టు, వీకేపీ గని, వివిధ డిపార్టుమెంట్లు, 8వ కాలనీ యూనియన్ కార్యాలయంలో 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిఎమ్ఎస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు చవ్వ మహేష్, ప్రదాన కార్యదర్శి యతిపతి సారంగ పాణి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి కుమారస్వామిలు హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. బిఎంఎస్ యూనియన్ ఆవిర్భవించి నేటికీ 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలో అతిపెద్ద కార్మిక శక్తి ఎదిగిందన్నారు. నేడు మన దేశంలో అతి ఎక్కువ మంది కార్మికుల సభ్యత్వంతో కార్మికుల సభ్యత్వం కలిగిన ఏకైక సంఘం బిఎంఎస్ యూనియన్ మాత్రమేనని అన్నారు.



సింగరేణిలో కార్మిక పోరాటాలను విజయ వంతంగా ముందుకు నడిపిస్తూ కార్మికులతో మమేకమవుతూన్న బీఎంఎస్‌ను రానున్న కాలంలో బలోపేతం చేసి అగ్ర భాగాన నిల పటానికి నిరంతరం పోరాడుతున్న కార్మికులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటేరి పోన్నమనేని వేణుగోపాలరావు ఆధ్వర్యంలో సింగరేణిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మినారాయణ, కేంద్ర కోశాధికారి ఆకుల హారీన్, ఏరియా కార్యదర్శి గట్టు శ్రీనివాస్, శివాజీ, నీలం రవి, ఎం. శ్రీనివాస్, తుంగ జనార్ధన్, నరేష్, మల్లికార్జున్, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

### 1 కోటి 36 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

◆ రామునిపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం ◆ ప్రజాపాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం ◆ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, బీమా సౌకర్యం కల్పిస్తున్నాం

◆ రైతన్నల మొహంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

**సుల్తానాబాద్, 23 (జనంసాక్షి) :** మండలం లోని రామునిపల్లి, కనుకుల,మంచరామి గ్రామాల్లో బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నూతన గ్రామ పంచాయతీ భవనం అంతేకాకుండా, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన,అనంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందజేశారు.ఈ సందర్భంగా కనుకుల రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన





ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య దర్శన్, ప్రభుత్వ అధికారులు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, మీస సత్యనారాయణ, అంజయ్య, సంపత్, రామ్ రెడ్డి, సాయి, శ్రీనివాస్, రాజలింగం,మొగిలి, మార్కెట్ డైరెక్టర్, ఇల్లందులశ్రీనివాస్, శంకరయ్య, గౌడ్, ఉప్పు సంపత్,యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# 18వ డివిజన్‌లో ఉచిత బస్సు ప్రయాణం సంబరాలు..

### రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మహిళలు

**యైటింక్లయిన్ కాలనీ జూలై 23 (జనంసాక్షి) :** రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 8వ కాలని, 18వ డివిజన్‌లో ఉచిత బస్సు ప్రయాణం చేసిన మహిళలు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం 18వ డివిజన్‌లో మహిళలందరు కలిసి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని మహిళలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు తిరుపతి రెడ్డి, ఇరికి మహేష్, మహిళలు రాధిక, కవిత, లక్ష్మీ, రమ, నాగమణి, లక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ కు ఘనంగా సన్మానం

**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :** టీయూడబ్ల్యూజే (ఐజేయు) పెద్దపల్లి జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో,కన్వీనర్ గా ఎన్నికైన సుల్తానాబాద్ సీనియర్ జర్నలిస్టు కొమురెల్లి భాస్కర్ ను మంగళవారం ప్రెస్ మిత్రులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో కత్తర్ల చందర్, ముంజ శ్రీనివాస్, పెగడ మధు లు ఉన్నారు.



## ఎమ్మెల్యే విజయరమణారావును గజమాలతో ఘనంగా సత్కరించిన మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్

**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :** వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ముగ్గు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనుకుల గ్రామానికి విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావును స్థానిక రైతు వేదికలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నేత ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అని కొనియాడారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శం గా తీర్చిదిద్దుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు రానున్న రోజులలో మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.



# ఆర్‌జీ-వన్‌లో ఘనంగా బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
భారతీయ మజ్దూర్ సంఘం స్థాపించి 69 సంవత్సరాలు పూర్తి చేసుకుని 70వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా రామగుండం ఏరియా-1 డివిజన్‌లో అన్ని గనులు..డిపార్ట్మెంట్లలో పిట్ సెక్రటరీల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి..స్వీట్లు పంపిణీ చేశారు.డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా హాస్పిటల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఎస్‌సీఎంకేఎస్-బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, జనరల్ సెక్రెటరీ సారంగపాణి మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని భూపాల్ పట్టణంలో దత్తపంత్ థేంగ్డేజీ 1955 జులై 23న భారతీయ మజ్దూర్ సంఘం స్థాపించడం జరిగిందన్నారు.అప్పటి నుండి అన్యోన్యంగా కార్మికుల ఆదరణ పొందుతూ.. దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల సంఘంగా అభివృద్ధి చెందిందన్నారు.కోల్ సెక్టార్, అనేక క్షేత్రాలలో విజయకేతనం ఎగురవేస్తూ కార్మికుల సంక్షేమం..పరిశ్రమ క్షేమం..దేశ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక హక్కులను సాధించిందని వారు పేర్కొన్నారు.కార్మికుల అండగా ఉన్న సంఘం భారతీయ మజ్దూర్ సంఘం అని, జేబీసీసిఐ స్టాండడేషన్ కమిటీలలో అనేక హక్కులను కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సాధించడం జరిగిందని, బిఎంఎస్ ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటూ కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తుందని తెలిపారు. సింగరేణి ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ ట్రెజరర్ ఆకుల హరిష్, డివిజన్ సెక్రెటరీ సాయవేని సతీష్, డివిజన్ ట్రెజరర్ గంగిశెట్టి నరసింహులు, డివిజన్ కమిటీ సభ్యులు సాంగోని సాంబన్న, కోటయ్య, మేడ రామ్మూర్తి, జనగామ తిరుపతి, పిట్ సెక్రెటరీలు పల్లె శ్రీనివాస్, తాటి లక్ష్మయ్య, పెంచాలా వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పోతురాజు భాస్కర్, పుప్పాల నాగేంద్రప్రసాద్, దొంతుల కుమార్, శ్రీకాంత్, అజయ్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## మంచరా మీలో సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :**
మండలంలోని మంచరామి గ్రామంలో సిసి రోడ్లను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై ప్రారంభోత్సవంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉప్పు సంపత్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రం లోని యోగ భవన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సి పల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన రెడ్డి పెట్ తాండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంగావత్ సందీప్, స్పోర్ట్స్ కోటాలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగ పరిషత్ అధ్యక్షులు గురుజీ రామ్ రెడ్డి, కార్యదర్శి రఘుకుమార్, సురేందర్, వెంకటేశం, సిద్ధా గౌడ్, ఎల్లయ్య, రాజు, హిమబిందు, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.





# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూలై 23 (జనం సాక్షి) :**
మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న, ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా, ప్రయాణికులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం చారిత్రాత్మక నిర్ణయం..

- మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం..
- బీఆర్ఎస్ హయాంలో ఇలు రేషన్‌కార్డులు ఇవ్వలేదు..
- రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
మహాలక్ష్మి పథకం ద్వారా రూ.200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6,680 కోట్ల ప్రయాణ చార్జీలను అదాచేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మండలి..రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రామగుండం నియోజక వర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గోదావరిఖని బస్టాండ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల గౌరవానికి, సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భాధ్యతలను తగ్గించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛకు బలమైన దిశను అందించామన్నారు. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాకుండా..మహిళల జీవితంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా మారిందని కొనియాడారు.దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రజల రవాణా అవసరాల్ని అందరికీ సమానంగా అందిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే సంకల్పానికి నిలబడి ఉందన్నారు.మహా లక్ష్మి పథకం అమలులో రూ.200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా.. ఆర్టీసీలో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించారు.మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని డిపో మేనేజర్ ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు ఉన్నారు.